www.vishalabharati.com
epaper:vishalabharati.com
శనివారం, హైదరాబాద్
02 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## మద్యానికి బానిసలుగా 20%యువత

మద్యపానం వల్ల 20 శాతం యువత మద్యానికి బానిసలుగా తయారవుతున్నారని తెలంగాణ రాజకీయ ప్రత్యామ్నాయ వేదిక అధ్యక్షులు సామాజికవేత్త నాగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. యువత భవిష్యత్తు మధ్య నిషేధంపై ఆధారపడి ఉందని వారిని రక్షించవలసిన అవసరం ఉందన్నారు. 3



## ప్రభుత్వ విద్యాసంస్థలకు మహార్దశ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థలకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 3



## మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- మొదటి విడత లబ్ధిదారులకు నేడు 'డబుల్ ' ఇళ్ల కేటాయింపు
- ఇళ్ల పత్రాలను అందజేయనున్న మంత్రి హరీష్ రావు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

4



## సత్వర న్యాయం అందించాలి

పోలీస్ స్టేషన్ కి వచ్చే పిటిషనర్ లకు సత్వర న్యాయం అందించేవిధంగా కృషి చేయాలని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ అధికారులకు సూచించారు. 4



# నేడు డబుల్ ఇళ్ల పండుగ

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- లబ్ధిదారులతో ముఖాముఖి సమావేశం
- కొల్లూరులో ఇళ్ల పంపిణీ ఏర్పాట్లు పూర్తి
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి హరీష్ రావు
- లాటరీ పద్ధతిలో బ్లాకుల కేటాయింపు

**పటాన్ చెరు-విశాలభారతి**

అగ్గిపెట్ట లాంటి అద్దె ఇల్లు... చాలీచాలని జీతాలతో జీవితం వెళ్లదీస్తున్న నిరుపేద ప్రజలకు అత్యంత ఖరీదైన ప్రాంతంలో 50 లక్షల రూపాయల విలువ చేసే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించి అందజేస్తున్న మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని భారతినగర్, రామచంద్రపురం, పటాన్ చెరు డివిజన్ల పరిధిలో తొలి విడతలో ఎంపికైన 500 మంది లబ్ధిదారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులం, మతం, ప్రాంతం ..మిగతా |2| లో



## మరిన్ని విజయాలు సాధించాలి

రాచకొండ సిపి..

**హైదరాబాద్,విశాల భారతి:** మరిన్ని విజయాలు సాధించి కమిషనరేట్ కు మంచి పేరు తేవాలని రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ ఆకాంక్షించారు. మారథాన్ లో పాల్గొన్న అర్ఐ ప్రమోద్ కుమార్ నీ శుక్రవారం నేరేడ్మెట్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అభినందించారు. ఎన్ఎండిసి హైదరాబాద్ రన్నర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మారథాన్ పోటీలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో (అర్ఐ) రిజర్వ్ ఇనస్పెక్టర్ రా విధులు నిర్వర్తిస్తున్న డి.ఆర్. ప్రమోద్ కుమార్ 42.195 కిలో మీటర్ల దూరాన్ని కేవలం 4 గంటల 44 నిమిషాలలోనే పూర్తి చేశారు. ప్రమోద్ ఈ మారథాన్ పోటీలో పాల్గొనడం ఇది రెండవ సారి. పలువురు ఉన్నతాధికారులు మారథాన్ పోటీలో పాల్గొని విజేతగా నిలిచిన ప్రమోద్ ను అభినందించారు. భవిషత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని తోటి ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు.



## నీలం మధుకు టిక్కెట్ కేటాయించాల్సిందే

2

- కొనసాగుతున్న ముదిరాజుల నిరసన
- ఇంద్రేశం శివాజీ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో



## వర్సిటీ సమస్యల పరిష్కారానికి..

తెలంగాణా స్టేట్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ ( టిఎస్ యు టి ఏ) ఆవిర్భావం 2

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
02
శనివారం,
02 సెప్టెంబర్ 2023
హైదరాబాద్

# నీలం మధుకు టిక్కెట్ కేటాయించాల్సిందే

**పటాన్ చెరువిశాలభారతి:** నీలం మధు ముదిరాజ్ కు పటాన్ చెరు సీటు కేటాయించాలని కోరుతూ చేపడుతున్న నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. సబ్బండ వర్గాలు, ఎన్.ఎం.ఆర్ యువసేన సభ్యులు పాల్గొని మద్దతు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా పటాన్ చెరు మండలం ఇంద్రేశం చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్రంలో అధిక సంఖ్యాబలం ఉన్న ముదిరాజులకు ఒక సీటు కేటాయించుకోవడం దారుణమని అన్నారు. తెలంగాణలో 60 లక్షలు ఉన్న ముదిరాజులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించకుండా కెసిఆర్ మోసం చేశారని ఆరోపించారు. నాలుగు ఎమ్మెల్యే సీట్లు, ముదిరాజ్ కార్పొరేషన్, మత్స్య శాఖ ఫెడరేషన్ తో పాటు నీలం మధు ముదిరాజ్ కు పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గ్యారల శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, ఇంద్రేశం ముదిరాజ్ సంఘం నాయకులు బండి పురుషోత్తం, బచ్చుగూడెం మత్స్యశాఖ అధ్యక్షులు విటల్, ఐలాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు గోపాల్, పెద్ద కంజర్ల నాయకులు రమేష్, ఎన్ఎంఆర్ యువసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నేడు డబుల్ ఇళ్ల పండుగ

**మొదటిపేజీ తరువాయి**

తేడా లేకుండా రాజకీయాలకు అతీతంగా పూర్తి పారదర్శకతతో అత్యంత ఆధునిక సాఫ్ట్వేర్ సహాయంతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. తొలి విడతలో ఎంపికైన 500 మంది లబ్ధిదారులకు కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను శనివారం లాటరీ పద్ధతిన బ్లాక్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇళ్ల పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరు కాబోతున్నట్లు పేర్కొన్నారు. పటాన్ చెరుకు సంబంధించిన లబ్ధిదారులందరిని పటాన్ చెరు మైత్రి మైదానం నుండి బస్సులు



ఏర్పాటు చేసి కొల్లూరుకి తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. సొంత నిధులతో 10,000 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్పొరేటర్లు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, తహసిల్దార్, భాస్కర్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# మంత్రి హరీష్ రావును కలిసిన పాండురంగారెడ్డి



**పటాన్ చెరువిశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. అమీన్ పూర్ మున్సిపాలిటీకి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మంజూరు చేసిన శుభ సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్ రావు ఆయన కలిశారు. హెల్త్ సెంటర్ మంజూరు పట్ల మంత్రికి పాండురంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.





# వర్సిటీ సమస్యల పరిష్కారానికి..

## తెలంగాణా స్టేట్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ ( టిఎస్ యు టి ఏ) ఆవిర్భావం.

**ఓయూ,విశాల భారతి:**తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లోని సమస్యలకు సంబంధించి సమన్వయంతో కలసి పని చేయాలని వివిధ విశ్వవిద్యాలయ అధ్యాపక సంఘాల నాయకులంతా నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ టి ఎస్ యు టి ఏ పేరిట కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దాదాపు రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాల నుంచి అధ్యాపక ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో విశ్వవిద్యాలయాలకు రావాల్సిన బ్లాక్ గ్రాంట్లు, ఖాళీల నియామకాలు, పదవీ విరమణ కాలం పెంపు ప్రయోజనాలు తదితర అంశాలపై ఈ సమావేశాలు లోతుగా చర్చించారు. ఈ విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి , పరిష్కారం కోసం కృషి చేస్తామని కొత్తగా ఎన్నికైన టీఎస్‌యూటీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఏ ముఖ్య సలహాదారులుగా ప్రొఫెసర్ మల్లికార్జున్, ఉపాధ్యక్షులుగా డా. బి విద్యాసాగర్, ప్రొఫెసర్ గుంటి రవీందర్, డా. వనజా ఉదయ్,డా. పున్నయ్య,డా. చలమల్ల వెంకటేశ్వర్లు,డా. హరికాంత్, డా. శ్రీపతిరావు, డా. ఎల్. సైదా నాయక్, ప్రొ.కె. సరస్వతమ్మ, డా. సబినా ఆర్ అర్నాల్డ్,కోశాధికారిగా డా. నర్సింహులు,సంయుక్త కార్యదర్శులుగా అన్ని విశ్వ విద్యాలయాల నుంచి సభ్యుల్ని ఎన్నుకున్నారు. ఈసీ మెంబర్లుగా కూడా తెలంగాణాలోని అన్ని విశ్వవిద్యాలయాల అధ్యాపక సిబ్బందికి అవకాశం కల్పించారు.




# మేరీ మాటీ మేరా దేశ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన గడీల శ్రీకాంత్ గౌడ్

**పటాన్ చెరువిశాలభారతి:** అజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి చిటికెడు మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో నిర్మించబోయే "అజాదీ కా అమృత్ మహోత్సవ్" స్థూపం కోసం ఉపయోగించనున్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి గ్రామ పరిధిలోని డి.ఎన్ కాలనీలో ఇంటి ఇంటికి వెళ్ళి మట్టిని సేకరించారు. ప్రతి ఒక్క పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని ఆయన కోరారు.





# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- ఈ నెల 11నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మె
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర రావు

**పటాన్ చెరువిశాల భారతి:** అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 11 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మెలోకి వెళ్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వర రావు పేర్కొన్నారు. శుక్రవారం పటాన్ చెరు ఐసిడిఎస్ సిడిపివో చంద్రకళకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అందరినీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూవిటీ చెల్లించాలని అన్నారు. పటాన్ చెరు ప్రాజెక్టులో గత 23 సంవత్సరాలుగా పని చేస్తున్నారని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్స్ కు 10 లక్షలు, అయాలకు 5 లక్షలు చెల్లించాలని అన్నారు. రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాలు నిర్ణయించాలన్నారు. అంగన్వాడి టీచర్లు గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఈ నెల 11నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి, సుజాత, నీరజ, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలకు మహార్దశ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ముత్తంగిలో మన ఊరు మనబడి పథకం పనులు ప్రారంభం



**పటాన్ చెరువిశాలభారతి** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థలకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలో మన ఊరు మన బడి, మహత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జిల్లా మినరల్ ఫండ్ ద్వారా మంజూరైన రెండు కోట్ల 29 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునరుద్ధరణ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనం, వంట గదులు, డైనింగ్ హాల్ ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల ఆయాయంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ విద్యాసంస్థలు నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దామని తెలిపారు. విద్యా వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టిన మన ఊరు మన బడి పథకం ద్వారా నియోజకవర్గం వ్యాప్తంగా మొదటి దశలో 55 పాఠశాలల్లో వివిధ పనులు చేపట్టామని తెలిపారు. ప్రధానంగా డ్యూయల్ డేస్కులు, కంప్యూటర్లు, ఆధునిక బ్లాక్ బోర్డులు, రంగులతో కూడిన క్లాస్ రూములు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులతో విద్యాసంస్థల్లో అడ్మిషన్ల సంఖ్య పెరగడంతో పాటు, అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, మండల విద్యాధికారి రాథోడ్, సింగిల్ విండో చైర్మన్ బిక్షపతి, స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీరప్ప గుడికి, చర్చికి, యాదవ సంఘం భవనం నిర్మాణ పనులకు 75 లక్షల రూపాయల సొంత నిధులు అందజేత
- 90 లక్షల రూపాయలతో నిర్మించిన హుడా పార్కు ప్రారంభం

**పటాన్ చెరువిశాలభారతి :** కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోమారు తన గొప్ప మనసును చాటుకున్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యాదవ సంఘం నిర్మాణానికి 30 లక్షలు, కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బీరప్ప గుడికి 30 లక్షలు, విద్యుత్ నగర్ హనుమాన్ గుడికి ఐదు లక్షల రూపాయలు, ఇందిరానగర్ లో చర్చి అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల జివిఆర్ ఎంటర్ప్రైజెస్ తరఫున భారీ విరాళాలను అందించారు. అనంతరం 90 లక్షల రూపాయలతో నిర్మించిన హుడా పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. కులం మతం ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ఆర్థిక అభ్యున్నతికి ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో శరవేగంగా అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు.
ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల మున్సిపాలిటీలకు ప్రకటించిన 25 కోట్ల రూపాయల నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ విడుదల అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- జాక్టో కో-చైర్మన్ శ్రీనివాస్ రాథోడ్
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**సంగారెడ్డివిశాలభారతి:** ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ శరత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాక్టో కోచైర్మన్ శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ పొందే హక్కు రాజ్యాంగం కల్పించిందని, సిపిఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ విధానానికి రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ వేసి ఐఆర్ ను ప్రకటించాలన్నారు. పండిత్, పీఈటిలకు పదోన్నతులు కల్పించాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు త్వరగా చేపట్టాలని కోరారు. టీచర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జాక్టో నాయకులు సుభాన్ సింగ్, రమేష్ కుమార్, విజయ్ కుమార్, సుందర్ రావు, ఖయ్యుం, రాజిరెడ్డి, నరసింహారాజు ఎన్. కె. అలి, శ్రీనివాస్, ప్రకాష్, భుజంగం భుజంగం, శ్రీధర్ రావు, పాల్గొన్నారు.




# మద్యానికి బానిసలుగా 20%యువత

**తెలంగాణ రాజకీయ ప్రత్యామ్నాయ వేదిక అధ్యక్షులు సామాజికవేత్త నాగుల శ్రీనివాస్ యాదవ్.**

**హైదరాబాద్,విశాల భారతి:** మద్యపానం వల్ల 20 శాతం యువత మద్యానికి బానిసలుగా తయారవుతున్నారని తెలంగాణ రాజకీయ ప్రత్యామ్నాయ వేదిక అధ్యక్షులు సామాజికవేత్త నాగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. యువత భవిష్యత్తు మద్య నిషేధంపై ఆధారపడి ఉందని వారిని రక్షించవలసిన అవసరం ఉందన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని సామాజిక న్యాయం భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మద్యానికి బానిసలైన వారి కోసం వ్యసన విముక్తి కేంద్రాలను (డి అడిక్షన్ సెంటర్స్) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యువత మద్యం వివిధ మాదకద్రవ్యాలకు బానిసలై చిన్న వయసులోనే చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనితో భార్య పిల్లలు అనాధలు అవుతున్నారని, అంతేకాకుండా సమాజంలో అనాధ ల సంఖ్య పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే డి అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వరరావు, సాయి కిషోర్, బాల లింగం తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో 'మేరీ మాటీ మేరా దేశ్'

**కార్యక్రమం - ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** రామచంద్రాపురం జిహెచ్ఎంసి పరిధిలోని సాయి నగర్ కాలనీ సాయిబాబా దేవాలయం వద్ద బీజేపి అధ్వర్యంలో మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. రామచంద్రపురం డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశ ఐక్యత చాటి చెప్పేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి చిటికెడు మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో నిర్మించబోయే "అజాదీ కా అమృత్ మహోత్సవ్" స్థూపం కోరకు ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, జగదీష్, రవీందర్ రెడ్డి, మల్లేష్, రాములు, లక్ష్మణ్ గౌడ్, రామచంద్రపురం బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, రామచంద్రపురం మాజీ అధ్యక్షులు బసవమ్మ, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు, గీత, భూపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి, వెంకటరెడ్డి, రాంబాబు, సజ్జు, మోనిష్ తదితరులు పాల్గొన్నారు








# మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**సంగారెడ్డి విశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గం కొల్లూర్ 1 ప్రాజెక్టులో మొదటి విడత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు శనివారం ఇండ్లు పంపిణీ చేయనున్నట్టు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన చెప్పారు. మంత్రి విచ్చేయనున్న సందర్భంగా అదనపు కలెక్టర్లు, జిహెచ్ఎంసి అధికారులు, సంబంధిత జిల్లా అధికారులతో కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై కొల్లూర్ 1 గృహ సముదాయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. 3500 మంది లబ్ధిదారులకు రాండమైజేషన్ పద్ధతిలో ఇండ్లను కేటాయించి, ఇంటి పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఏలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అన్ని ఏర్పాట్లను సవ్యంగా చేయాలన్నారు. అదేవిధంగా పటాన్ చెరు నియోజకవర్గం కర్దనూర్ II ప్రాజెక్టులో 500 మంది లబ్ధిదారులకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పి. మహేందర్ రెడ్డి ఇండ్లను కేటాయించనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల ఏర్పాట్లను సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు, జిల్లా అధికారులు కోఆర్డినేషన్ చేయాలన్నారు. లబ్ధిదారులను సభా స్థలికి చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, కళాజాత కార్యక్రమం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని వైద్యఆరోగ్య సిబ్బందికి సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ శరత్..**

అంతకుముందు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్లు వెంకటేష్, స్నేహలతో కలిసి కొల్లూర్ 1 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని, కార్యక్రమ నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శరత్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, ఏపిడి జయదేవ్, డిసిఓ ప్రసాద్, మెప్మా పీడీ గీత, డిప్యూటీ కలెక్టర్లు రాధా బాయ్, మహిపాల్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, సంబంధిత తహసీల్దారులు, తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే తనయుడు విక్రం రెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** సంగారెడ్డి జిల్లా జన్నారం మండలం మంగంపేట గ్రామంలో ఇటీవల చిరుత దాడిలో ఆవు మృతి చెందిన సంఘటన జరిగింది. గ్రామ ప్రజల ద్వారా విషయాన్నీ తెలుసుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు విక్రమ్ రెడ్డి తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి సాయం అందించారు. ఆవు యజమాని ఖాదర్ కి 25,000 రూపాయలు అందజేశారు. బాధితుడు ఎమ్మెల్యే కుటుంబానికి విక్రమ్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంతి నరేందర్, మాజీ సర్పంచ్ మల్లేష్, గౌరీ, వెంకటేష్, కత్తుల రవి, సంతు, రాజు, కిట్టు, తన్వీర్, హాజీ షాబుద్దీన్, మండల టిఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అధికారులు పక్షపాత బుద్ధి వీడాలి

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జగదీశ్వరరావు.**



**ముషీరాబాద్,విశాలభారతి:** అధికార బిఆర్ఎస్ పార్టీకి జిహెచ్ఎంసి సిబ్బంది తొత్తులుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ పథకాల పోస్టర్లను చింపడం తగదని టీపీసీసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి జగదీశ్వరరావు అన్నారు. ముషీరాబాద్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ను కోరారు. ఈ మేరకు శుక్రవారం జగదీశ్వర రావు పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో పథకాల గురించి రూపొందించిన పోస్టర్లను ముషీరాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తే వాటిని రాత్రికి రాత్రి జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు బ్యానర్లు అనేకం ఉన్నాయని వాటిపైన చర్యలు తీసుకొని జిహెచ్ఎంసి అధికారులు కాంగ్రెస్ పార్టీ పోస్టర్ల పైన ఎందుకు చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. అధికారులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని లేనిపక్షంలో తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ నేతలు ఎన్ని ఎత్తులు జిత్తులు పన్నిన కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరని స్పష్టం చేశారు.



# సత్వర న్యాయం అందించాలి

**రాచకొండ సీపీ..**

**హైదరాబాద్,విశాల భారతి:** పోలీస్ స్టేషన్ కి వచ్చే పిటిషనర్ లకు సత్వర న్యాయం అందించేవిధంగా కృషి చేయాలని రాచకొండ సీపీ డిఎస్ చౌహన్ అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోనీ పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహన్ శుక్రవారం మహేశ్వరం జోన్ లోని కందుకూరు పోలీసు స్టేషన్లను సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా స్టేషన్ల కానిస్టేబుల్ మరియు ఇతర స్థాయిల అధికారుల పని తీరు పరిశీలించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- కర్ణాటక మాజీ మంత్రి మునిరత్నం నాయుడు**

**శేరిలింగంపల్లి ,విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షుల సమావేశంలో కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్ర రావులతో కలిసి ముఖ్యఅతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు సాధిస్తామని చెప్పి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని, నేడు వాటిని తుంగలో తొక్కారని ఆరోపించారు. దళిత బంధు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని, గిరిజన బంధు లేదని, మూడెకరాలు లేదన్నారు. కెసిఆర్ కుటుంబ, అవినీతి పాలన అంతమొందించేందుకు, అధికారమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోనీ ప్రతి పోలింగ్ బూత్, కమిటీ, శక్తి కేంద్రాలను మరింత పటిష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, బూత్ ఇంచార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రల ఇంచార్జిలు, డివిజన్ నాయకులు, బీజేవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు , మహిళా మోర్చా నాయకులు , కిసాన్ మోర్చా నాయకులు , ఎస్సీ మోర్చా నాయకులు , ఎస్టి మోర్చా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# కాట శ్రీనివాస్ గౌడ్ కు రాఖీ కట్టిన కౌన్సిలర్లు లావణ్య

**శశిధర్ రెడ్డి, సునీత**



**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ కు అమీన్ పూర్ 13వ వార్డు కౌన్సిలర్ జి.లావణ్య శశిధర్ రెడ్డి, 16వ వార్డు కౌన్సిలర్ సునీత రాఖీలు కట్టారు. రక్షాబంధన్ పండుగ సందర్భంగా రాఖీలు కట్టి ఆప్యాయత చాటుకున్నారు. శ్రీనివాస్ గౌడ్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, 15 వార్డు కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్, అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.